సాక్షి e-paper

# ట్రిపుల్ ఐటీలో విద్యా దినోత్సవం



విజేతలకు బహుమతులు అందిస్తున్న ట్రిపుల్ ఐటీ అధికారులు

ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో మౌలానా అబ్దుల్ కలాం అజాద్ జన్మదినం సందర్భంగా విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కె.ఎల్.ఎన్.రెడ్డి అధ్యక్షతన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలనా పేదరికం నుంచి విద్యా శాఖ మంత్రిగా ఎదిగిన వైనాన్ని వివరించారు. కల్చరల్ కో ఆర్డినేటర్ అనిల్‌కుమార్, ప్రాచీన విద్యా విధాన వైశిష్ట్యాన్ని వివరించారు. ఉపన్యాస పోటీలో విజేతలైన పార్థసారథి, భానుప్రకాష్, మల్లికార్జుననాయక్, ప్రియాంకలకు బహుమతులను అందించారు. ఫిజిక్స్ ప్రొఫెసర్ లక్ష్మినరసప్ప, పీఆర్వో భాస్కరయ్య, అకడమిక్ కో ఆర్డినేటర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

– వేంపల్లె